ఎస్సారార్‌లో క్యాన్సర్‌పై అవగాహన

గణేశ్‌నగర్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ ఎస్సారార్ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం, హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై విద్యార్థులకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ డి సజిత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. క్యాన్సర్ కారకాలైనటువంటి వస్తువులను వాడ కుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అవల ంబించాలని సూచించారు. విద్యార్థులు కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె రామకృష్ణ, జంతు శాస్త్ర విభాగాధిపతి ఎస్ రమేష్‌బాబు, జ్యోతిలక్ష్మి రవీందర్, కిరణ్మయి, కల్పన పాల్గొన్నారు.

సమగ్ర సర్వేను విజయవంతం చేయాలి

కరీంనగర్ టౌన్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వేను నగరంలో విజయవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్‌పాయి ఉద్యోగులు, సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం నగరంలో చేపడుతున్న సర్వేను ఆమె తనిఖీ చేశారు. సర్వే చేస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికి వెళ్ళి కుటుంబాలు, కుటుంబ సభ్యుల వివరాలను తెలుసుకుని ఆయా ఇళ్లకు స్టిక్కరింగ్ చేయాలని, వాటి ఆధారంగా ఎన్యూమరేటర్లు సర్వే నిర్వహిస్తారని చెప్పారు. సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల వివరాలతో చేపడుతున్న ఈ సర్వేకు ప్రజలు సహకరించి సరైన సమాచారం ఇవ్వాలని కోరారు. అనంతరం కోర్టు ఆవరణలో చేపడుతున్న నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించారు.

సర్వే 'సమగ్ర'మేనా?

- ఇళ్లకు పూర్తికాని స్టిక్కరింగ్
- నేటి నుంచి సమాచార సేకరణ



(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ స్థితిగతులతోపాటు కులగణన కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై సర్వత్రా చర్చ జరుగుతోంది. 2014 ఆగస్టు 19న సమగ్ర కుటుంబ సర్వేను రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు నిర్వహించారు. ఈ సర్వేతో భావితరాలకు మేలు జరుగుతుందని, ప్రతి ఒక్కరూ ఈ సర్వేలో భాగస్వాములై సమాచారమివ్వాలని, సర్వే ప్రామాణికంగానే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ప్రకటించడంతో దేశ, విదేశాల్లో నుంచి స్వగ్రామాలకు చేరుకొని సమాచారమందించారు. అయితే ఆ సర్వే వివరాలను వెల్లడించలేదు. ఆ సర్వేను ఆనాటి ప్రభుత్వం పక్కనపడేసింది. సర్వే ఆధారంగా ఏ ఒక్కరికీ లబ్ధి చేకూరలేదు. మళ్లీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపడుతున్నది.

● ఎన్నో సందేహాలు

ఈ సర్వే సమాచారాన్ని ప్రామాణికంగా చేసుకొని రేషన్‌కార్డులను, పెన్షన్లను, ఇతర పథకాలలో అక్రమంగా లబ్ధి పొందుతున్నవారిని తొలగిస్తుందేమోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కుల గణన కోసమే ఈ సర్వే చేపడితే కులం, మతం ఏమిటనే వాటిని తెలుసుకోకుండా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయాలకు సంబంధించిన 112 ప్రశ్నలతో కూడిన ప్రశ్నావళిని ఎందుకు రూపొందించి సమాచారం తీసుకుంటున్నారని ప్రశ్నిస్తున్నారు. ఉమ్మడి ఆస్తి వివరాలను వేర్వేరుగా ఎలా ఇవ్వాలి, ఆస్తుల వివరాలు ఇస్తే మంచిదా లేదా, వివిధ పథకాల ద్వారా లబ్ధిపొందితే వాటి వివరాలనుతెలిపితే భవిష్యత్‌లో వాటిని ఇస్తారో లేక రద్దు చేస్తారో... కొత్తగా మరే పథకాల ద్వారా లబ్ధి లభిస్తుందో లేదోనన్న అనుమానాలు, సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఉన్నత చదవులు, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఇతర ప్రాంతాలకు, దేశాలకు వెళ్లిన వారి సమాచారం ఇక్కడ ఇవ్వడమా లేదా అని తేల్చుకోలేకపోతున్నారు. స్వగ్రామాల నుంచి పట్టణాలు, నగరాల్లో ఉంటూ వారి స్వగ్రామాల్లో తల్లిదండ్రులు ఉంటే వారి సమాచారాన్ని పట్టణాల్లో ఇవ్వడమా, గ్రామాల్లో ఇవ్వడమా... అక్కడ ఒక ఇల్లు ఉంటుంది... ప్రస్తుత నివాస ప్రాంతాల్లో మరో ఇల్లు ఉంటుంది, రెండు కుటుంబాలు ఇచ్చేది ఒకే సమాచారం కాదా... రేషన్‌కార్డు కొందరికి గ్రామాల్లో ఉండి, వారు ఇతర ప్రాంతాల్లో నివాసముంటూ ఆధార్‌కార్డు తీసుకునే వారు ఏ సమాచారమివ్వాలి... సమాచారమిస్తే ఏమైనా లాభముంటుందా... లేక నష్టం జరుగుతుందా, బ్యాంకు ఖాతాలు, ఆస్తులకు సంబంధించిన వివరాల డాక్యుమెంట్లను ఇవ్వడమా లేదా అనే దానితో సమగ్ర సర్వేపై సర్వత్రా చర్చ జరుగుతోంది. మూడురోజులుగా ఇంటింటికి వెళ్లి కుటుంబాల వివరాలను తీసుకొని ఇళ్లకు స్టిక్కరింగ్ చేస్తున్న ఉద్యోగులతో వారికున్న సందేహాలను వ్యక్తం చేస్తున్నారు. దానికి వారు ఇళ్ల వద్దకు ప్రశ్నావళితో వచ్చే వారు సమగ్ర సమాచారమిస్తారని, తాము కేవలం కుటుంబ వివరాలను తీసుకొని ఇంటికి స్టిక్కర్ వేస్తామని అంటున్నారు. ఎన్యూమరేటర్లు అన్ని వివరాలు చెబుతారని, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు దగ్గర ఉంచుకోవాలని చెబుతున్నారు. వారి సందేహాలను నివృత్తి చేయడం లేదు. దీనితో సర్వేపై మరిన్ని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉన్నతాధికారులు, ప్రత్యేకాధికారులు కూడా ప్రజలకు స్పష్టత ఇవ్వడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

● తేలని కుటుంబాల లెక్క

నవంబరు 6 నుంచి 30వ తేదీ వరకు సమగ్ర సమాచారంతో సర్వేను పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. 6,7,8 తేదీల్లో ఇంటి నంబర్ల ప్రకారం ఇళ్లకు వెళ్లి

మిగతా 8వ పేజీలో...

ప్రభుత్వ పాఠశాలల్లో సురక్షిత వాతావరణంలో విద్య

- జిల్లాలో 78 శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే..
- శుక్రవారం సభలో కలెక్టర్ పమేలా సత్పతి



చిన్నారికి అన్నప్రాసన చేస్తున్న కలెక్టర్

గంగాధర, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో సురక్షిత వాతావరణంలో విద్య నేర్పుతారని, తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గంగాధర మండలం ఆచంపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన శుక్రవారం సభకు ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 78 శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరుగుతున్నాయని, ఇది మంచి విషయమన్నారు. మంచి ఆహారం, శుభ్రమైన తాగునీరు, సరిపడా నిద్ర వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చని మహిళలకు సూచించారు. ఆరుసంవత్సరాల లోపు చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన అన్ని మందులూ నిల్వ ఉంచుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆరోగ్య మహిళ కార్యక్రమంలో భాగంగా ప్రతి మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు చేస్తున్నామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సుమారు 50 వేల ఖర్చయ్యే పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా చేస్తామని తెలిపారు. మహిళలు తమ ఆరోగ్యంపై దృష్టి సారించి బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ శుక్రవారం సభకు హాజరవడం ద్వారా ప్రభుత్వ పథకాల మీద అవగాహన వస్తుందని ప్రజలకు సూచించారు. ఇటు వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో శ్రీనివాస్, జిల్లా సంక్షేమాధికారి మార్త సరస్వతి, డీఎంహెచ్‌వో వెంకటరమణ, మెడికల్ ప్రోగ్రాం అధికారి సన, ఐసీడీఎస్ సీడీపీవో కస్తూరి, తహసీల్దార్ అనుపమ, ఎంపీడీవో రాము, ఎంపీవో జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

సర్వీసును క్రమబద్ధీకరించండి



ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు వినతిపత్రం అందజేస్తున్న టీవీఏసీ జేఏసీ నాయకులు

గణేశ్‌నగర్, నవంబర్ 8 (ఆంధ్రజ్యోతి): తమ సర్వీసును క్రమబద్ధీకరించాలని కోరుతూ డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసీ (టీవీఏసీ జేఏసీ) ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వం విద్యుత్ శాఖలో పనిస్తున్న ఆర్టిజన్ కార్మికులను రెగ్యులర్ చేశామని నమ్మించి మోసం చేశారని తెలిపారు. 20, 25 ఏళ్లుగా శ్రమ దోపిడీకి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే సంస్థలో ఒకే రూల్ ఉండాలని కాని తమకు బ్రిటిష్ కాలం నాటి స్టాండింగ్ రూల్స్ ఇచ్చారని తెలిపారు. సమాన పనికి సమాన వేతనం అమలు కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వంలోనైనా న్యాయం జరుగుతుందని ఆశగా ఎదురుచూస్తున్నామన్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సానుకూలంగా స్పందించి సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని జేఏసీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలోకరీంనగర్ జేఏసీ జిల్లా చైర్మన్ జి శివకృష్ణ, ఫైనాన్సి యల్ సెక్రెటరీ ఎండీ అమానుల్లా, కె శ్రీనివాస్‌నాయక్, ఎం శ్రీనివాస్, ఎండీ అబుషర్ పాల్గొన్నారు.

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

గణేష్ నగర్, నవంబర్ 8 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా పలుప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. కరీంనగర్‌లో విద్యుత్ సబ్‌స్టేషన్ల మరమ్మతుల్లో భాగంగా శనివారం ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్ వన్, టు, రూరల్ ఏడిఈలు, పంజాల శ్రీనివాస్‌గౌడ్, ఎం లావణ్య, గాదం రఘు తెలిపారు. ఈ సమయంలో అల్కాపూర్ కాలనీ, అంబేద్కర్‌నగర్, బైపాస్, కోతిరాంపూర్, కట్టరాంపూర్ , మైసూర్ బేకరీ ఏరియా, వసంత్ వ్యాలీ స్కూల్ ఏరియా, హనుమాన్‌నగర్, తిరుమలనగర్, భవానీనగర్, గిద్ద పెరిమండ్లు ఆలయ ఏరియా, వినాయకనగర్, ప్రొఫెసర్‌నగర్ కాలనీ, మహాలక్ష్మినగర్, గౌతమ్‌నగర్‌ఏరియాలో విద్యుత్ ఉండదన్నారు. ఉదయం 9 నుంచి 11.30 వరకు కొత్తపల్లి, రేకుర్తి, బొమ్మకల్ మధ్యాహ్నం మూడు నుంచి సాయంత్రం 5.30 వరకు ముక్దుంపూర్, చెర్లబుత్కూర్, నగునూరు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఉదయం 10 నుంచి 12 వరకు అంబేద్కర్‌నగర్ సబ్‌స్టేషన్ ఏరియా, వావిలపల్లి సబ్‌స్టేషన్, జ్యోతినగర్ మోర్ సూపర్ మార్కెట్ ఏరియా, కుర్మ వాడ ఏరియా, మంచిర్యాల్ చౌరస్తా, కిసాన్‌నగర్ ఫీడర్, గాంధీ సబ్ స్టేషన్ ఏరియాలో విద్యుత్ ఉండదన్నారు. కశ్మీర్‌గడ్డ, తెలంగాణ చౌక్, ముఖరంపుర, గోదాంగడ్డ, భగత్‌నగర్, మంకమ్మతోట, పొన్నం కాంప్లెక్స్, సప్తగిరి కాలనీ, శ్రీనగర్ కాలనీ, రామచంద్రపురి కాలనీ, శివనగర్, ఏవోస్ కాలనీలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

● హుజూరాబాద్/శంకరపట్నం: హుజూరాబాద్ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 9:30గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్ ఏఈ ఎం శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. హుజూరాబాద్ పట్టణంతోపాటు బోర్నపల్లి, కొత్తపల్లి, తుమ్మనపల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. శంకరపట్నం మండల పరిధిలోని ఆముదాలపల్లి, కొత్తగట్టు సబ్ స్టేషన్‌లలోని పరిధిలో ఉదయం 9గంటల నుం చి 11గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఆముదాలపల్లి ఏఈ శ్రీరామోజు రఘు తెలిపారు. తాడికల్ సబ్ స్టేషన్ పరిధిలో శనివారం 9:30 నుంచి 11 గం టల వరకు, కన్నాపూర్ సబ్ స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4గం టల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని తాడికల్ ఏఈ సంపత్‌రెడ్డి తెలిపారు.

రైతులకు బాసటగా రాష్ట్ర ప్రభుత్వం

- సుడా చైర్మన్ కొమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్ రూరల్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం రైతులకు బాసటగా ఉంటుందని సుడా చైర్మన్ కొమటిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. నగర శివారులోని తీగలగుట్టపల్లిలో కరీంనగర్ వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. అనంతరం రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు కాంటాల్లో తేడాలు వేస్తున్నట్లు తెలిపారు. దీనిపై ఆయన తాలు లేకుండా తీసుకురావాలని సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు పంటను అమ్ముకోవడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 18 వేల కోట్ల రుణమాఫీ చేసిందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఖజానను ఖాళీ చేసిందని, ఆర్థిక ఇబ్బందులున్నా అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో .కరీంనగర్ పీఏసీఎస్ చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్‌రెడ్డి, సంఘం డైరెక్టర్లు మూల వెంకటరమణారెడ్డి, సీఈవో రమేష్, కార్పొరేటర్లు కొలగాని శ్రీనివాస్, కాశెట్టి లావణ్య శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ మూల కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సుడా చైర్మన్ కొమటిరెడ్డి నరేందర్ రెడ్డి

సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం

భగత్‌నగర్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): కుల వృత్తులను పెంపొందించే దిశగా మాజీ ముఖ్యమంత్రి చేపట్టిన సంక్షేమ పథకాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ విమర్శించారు.శుక్రవారం కొత్తపల్లి మండలంలోని బావుపేట బావుచెరువులో చేప పిల్లలను వదిలిన అనంతరం మాట్లాడారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో కుల వృత్తుల చేసుకుని బతికేవారి జీవితాలు దుర్భరంగా తయారయ్యాయన్నారు. గంగపుత్రులు, మత్స్యకారుల అభివృద్ధి చెందాలనే కేసీఆర్ ఎండి పోయిన చెరువుల్లోకి నీరు నింపి లక్షల రూపాయల విలువ గల చేపపిల్లలను వేయించారన్నారు. చేపపిల్లల పెంపకం ద్వారా గంగపుత్రులు, మత్స్యకారులకు చేతినిండాపని కల్పిం చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈసారి చేపల పెం పకం తగ్గిపోయిందన్నారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో రొయ్యల పెంపకానికి ప్రాధాన్యం ఇచ్చి చెరువుల్లో వేయించా మన్నారు. చేపలను ఇతర ప్రాంతాలకు సరఫరా చేశామన్నారు. కులవృత్తులను బీఆర్‌ఎస్ ప్రభుత్వం అభివృద్ధిచేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్డున పడేసిందన్నారు. కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు పిట్టల రవి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రెడ్డవేని మధు, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు సాబీర్ పాషా, మనోహర్, అంజనేయులు, రామనవేని కనకయ్య, తిరుపతిస్వామి, సంపత్ పాల్గొన్నారు.



బావుపేట చెరువులో చేపపిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్

హుజూరాబాద్‌కు చేరుకున్న మాలల మహా పాదయాత్ర

హుజూరాబాద్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం చేస్తున్న మాలల మహా పాదయాత్ర శుక్రవారం రాత్రి హుజూరాబాద్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా తెలంగాణ మాలల రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సుధాకర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ విరుద్ధమైన ఎస్సీ వర్గీకరణ చేయడం కోసం కుట్ర చేస్తున్నారన్నారు. రాజకీయ నాయకులు దళితులను కేవలం ఓటు బ్యాంకుగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో మాలల జనాభా తక్కువ ఉందని అశాస్త్రీయమైన లెక్కలు చూపిస్తూ రాజకీయ పార్టీలను, ప్రభుత్వాలను బ్లాక్ మెయిల్ చేస్తూ ఓ వర్గం పనికట్టుకొని తప్పుదోవ పట్టిస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో మర్రి వెంకటస్వామి, సొల్లు బాబు, కె శంకర్, స్వామి, సత్యం, ప్రవీణ్, సతీష్, సదానందం, ఆంజనేయులు పాల్గొన్నారు.



హుజూరాబాద్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పిల్లి సుధాకర్

కరీంనగర్ డెయిరీపై పొల్యూషన్ బోర్డుకు ఫిర్యాదు

కరీంనగర్ టౌన్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): కరీంనగ ర్ మిల్క్ డెయిరీ కాలుష్యంతో 16వ డివిజన్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, డెయిరీ కాలుష్యం నుంచి తమను కాపాడాలని కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్ కాలు ష్య మండలి చైర్మన్ గగులోతు రవినాయక్‌ను కలిసి విన తిపత్రం అందించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని పొ ల్యూషన్ బోర్డు కార్యాలయానికి వెళ్లి డెయిరీపై ఫిర్యాదు చేశారు. పదేళ్లుగా కరీంనగర్ డెయిరీ నుంచి వెలువడుతున్న వ్యర్థాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు దాని పరిసర ప్రాంతాల్లోని భూమిలో కలవడం, ప్రొక్లెయిన్‌తో గోతి తీసి పాతిపెట్టడంతో భూగర్భ జలాలు తీ వ్రంగా కలుషితం అవుతున్నాయన్నారు. దీంతో అనేక రోగాలు వ్యాప్తి చెందుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే ఇళ్లలోని వంట సామగ్రి, గేట్లు కూడా దెబ్బతింటున్నాయని, బోరు నీళ్లు ప్రమాద స్థాయిలో ఉన్నాయని తెలిపారు. డెయిరీ నుంచి వచ్చే వ్యర్థాలతో విపరీతమైన దుర్వాసన వెలువడు తుందని తెలి పారు. డెయిరీ చిమ్నీ నుంచి దట్టమైన పొగలు, బూడిద వస్తుందని, దీనితో శ్వాసకోశ వ్యాధులు వస్తున్నా యని తెలిపారు. డెయిరీ సమస్యల నుంచి తమకు రక్షణ కల్పించాలని కోరినట్లు తెలిపారు. చైర్మన్ సానుకూలంగా స్పందించి రెండునెలల్లో బాధితుల సమస్యను పరిష్కరిస్తా మని హామీ ఇచ్చినట్లు శ్రీకాంత్ తెలిపారు.

రైతలకు నాణ్యమైన సేవలు అందిస్తాం

- టీజీఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ మేక రమేశ్‌బాబు

గణేశ్‌నగర్, ఆంధ్రజ్యోతి

7



నాట్యం.. నటన

- సినిమా రంగంలో బోర్నపల్లి వాసి
- బాహుబలిలో పాత్రతో గుర్తింపు పొందిన ఆశ్రిత వేముగంటి
- కళా రంగం... సామాజిక రంగంలో తనదైన ముద్ర

హుజూరాబాద్ రూరల్, ఆంధ్రజ్యోతి

7

బైక్‌ను ఢీకొన్న ట్రాలీ..

- ఒకరి మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు

జమ్మికుంట రూరల్, ఆంధ్రజ్యోతి

6



రాజన్న ఆలయంలో కార్తీక దీపాలను వెలిగిస్తున్న భక్తులు



ధర్మపురి గోదావరిలో దీపాలు వదులుతున్న మహిళలు

కార్తీక దీపోత్సవం

● ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆలయాల్లో సందడి

కార్తీక శుక్రవారం సందర్భంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆలయాల్లో సందడి నెలకొంది. మహిళలు భక్తితో దీపాలు వెలిగించి తమ ఇష్టదైవాలను స్మరించుకున్నారు. వేములవాడ, ధర్మపురి, కొండగట్టులో ప్రత్యేకపూజలు నిర్వహించారు.

వేములవాడ కల్చరల్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజ రాజేశ్వరస్వామి దేవస్థానంలో కార్తీక దీపోత్సవం వైభవంగా కొన సాగుతోంది. కార్తీకమాసం సందర్భంగా నిత్యం రాజన్న ఆలయ ఓపెన్ స్లాబ్‌లో సామూహికంగా కార్తీక దీపాలు వెలిగిస్తున్నారు. శుక్రవారం కార్యక్రమాన్ని ఏఈవో రమేష్‌బాబు ప్రారంభించారు. ఆలయానికి వచ్చిన భక్తులతోపాటు పట్టణానికి చెందిన మహిళలు వివిధ ఆకృ తుల్లో దీపాలను వెలిగించారు. అంతకుముందు స్వామివారికి మొక్కు లు చెల్లించుకున్నారు. వేములవాడ రాజన్న ఆలయానికి చెందిన భక్త బృందం భజన కార్యక్రమం ఆకట్టుకుంది. వేములవాడ రాజరాజేశ్వర స్వామి క్షేత్రంలో శుక్రవారం భక్తుల రద్దీ నెలకొంది. ఈ సందర్భంగా భక్తులు రాజన్న ఆలయ ఎదుట కార్తీక దీపాలను వెలిగించారు.



కొండగట్టులో దీపారాధన

● ధర్మపురిలో కొనసాగుతున్న గోదావరి హారతి

ధర్మపురి: ధర్మపురిలో గోదావరి హారతి కొన సాగుతోంది. ఏడో రోజు శుక్రవారం ఆలయం నుంచి వేదపండితులు, అర్చకులు, సిబ్బంది, భక్తులు, మహిళలు గోదావరి నది వరకు శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం ఆలయ వేద పండితులు బొజ్జ రమేష్‌శర్మ ఆధ్వర్యంలో వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య విశేష పూజలు జరిపారు. నదీ మాతకు హారతి ఇచ్చి కార్యక్రమాన్ని నిర్వహించారు.



ధర్మపురిలో గోదావరికి హారతి ఇస్తున్న అర్చకులు

● కొండగట్టులో..

మల్యాల: కార్తీకమాసాన్ని పురస్కరించుకుని కొండగట్టు అంజనేయ స్వామి సన్నిధిలో నిర్వహిస్తున్న దీపోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్ర వారం రాత్రి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంత రం భక్తులతో కలిసి దీపారాధన చేశారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు చంద్రశేఖర్, ప్రధానర్చకులు రఘు పాల్గొన్నారు.

బైక్‌ను ఢీకొన్న ట్రాలీ ఆటో

● ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

జమ్మికుంట రూరల్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట మండ లం నాగంపేట గ్రామ సమీపంలో ట్రాలీ ఆటో, బైక్‌ను ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్రగాయాల య్యాయి. పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపల్లి జిల్లా ముత్తారం గ్రామానికి చెందిన చుంచు రమేష్, తుడవేన చంద్ర మొగిలి బైక్‌పై జమ్మికుంటకు వచ్చారు. పని ముగించుకుని తిరిగి స్వగ్రామానికి బయల్దేరగా, మార్గం మధ్యలో నాగంపేట సమీపంలో ట్రాలీ ఆటో ప్రమాదవశాత్తు ఢీకొట్టింది. దీంతో బైక్ నడుపుతున్న రమేష్ తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. వెనక ఉన్న చంద్ర మొగిలి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. రమేష్ భార్య శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణసీఐ వరంగంటి రవికుమార్ తెలిపారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుకున్న వ్యక్తికి వినూత్న శిక్ష

● రెండు రోజులు ట్రాఫిక్ విధులు నిర్వహించాలని జడ్జి తీర్పు

పెద్దపల్లిటౌన్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి) : డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టు బడిన వ్యక్తికి శుక్రవారం వినూత్న శిక్ష విధిస్తూ జడ్జి తీర్పు ఇచ్చినట్లు ట్రాఫిక్ సీఐ అనిల్‌కుమార్ తెలిపారు. వాహనాల తనిఖీల్లో మద్యం సేవించి పట్టుబడ్డ 22 మందిని పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసులు స్థానిక కోర్టులో హాజరు పరిచారు. వారిని విచారించిన జడ్జి మంజుల 20మం దికి 23వేల రూపాయల జరిమానా విధించారు. అయితే అత్యధికంగా మద్యం సేవించి వాహనం నడిపిన కమాన్‌పూర్‌కు చెందిన ఇందారపు రమేష్‌కు 500 రూపాయల జరి మానాతో పాటు సామాజిక సేవలో భాగంగా రెండు రోజులపాటు ట్రాఫిక్ విధులు నిర్వహించాలని తీర్పుని చ్చారు. శని, ఆదివారాల్లో రమేష్‌ను ట్రాఫిక్ విధుల్లో ఉపయోగించు కోవాలని ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారు. మద్యం సేవించి వాహ నాలు నడిపే వారిపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు.

అడ్ హాక్ కమిటీ సభ్యుడిగా నర్సాగౌడ్

కొడిమ్యాల, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి) : కరీంనగర్ పార్లమెంట్ అడ్‌హాక్ కమిటీ సభ్యుడిగా మండల కేంద్రానికి చెందిన గుర్రం నర్సాగౌడ్‌ను నియామకం చేస్తూ టీడీపీ నాయకత్వం ఉత్తర్వులను జారీ చేసింది. టీడీపీ అధినేత చంద్రబాబునా యుడు 2024-2026 టీడీపీ సభ్యత్వ నమో దుకు అడ్‌హాక్ కమిటీ సభ్యుడిగా నియామ కం చేసినట్లు టీడీపీ నాయకులు తెలిపారు. నర్సాగౌడ్ మాట్లాడుతూ చొప్పదండి నియో జక వర్గంలో అధికంగా పార్టీ సభ్యతం చేయిస్తానన్నారు. టీడీపీ నాయ కులు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.



నర్సాగౌడ్

బ్యాటరీ దొంగల అరెస్టు



వివరాలను వెల్లడిస్తున్న కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ

గన్నేరువరం, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): గన్నేరువరం, మానకొం డూరు, తిమ్మాపూర్, కొత్తపల్లి, శంకరపట్నం మండలాల్లో పలు గ్రామాల్లో 5.2 లక్షల రూపాయల విలువ గల ట్రాక్టర్ బ్యాటరీలు, హైడ్రాలిక్ పట్టీలను దొంగలించిన ముఠాను గన్నేరువరం పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా గన్నేరువరం పోలీస్‌స్టేషన్‌లో ఏసీపీ వెంకటరమణ విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడిం చారు. రామడుగు మండలంలోని వెదిరె గ్రామానికి చెందిన సత్తు ప్రవీణ్(19)తోపాటు మరో నలుగురు కరీంనగర్‌లో సెల్ఫ్ డ్రైవింగ్ కారును అద్దెకు తీసుకుని చుట్టుపక్కల గ్రామాల్లో తిరుగుతూ ఆరుబ యట నిలిపి ఉంచిన ట్రాక్టర్ల లోని బ్యాటరీలను, హైడ్రాలిక్ పట్టీలను దొంగలించడం ప్రారంభించారు. ఈ క్రమంలో గన్నేరువరం మండ లంలోని గునుకుల కొండాపూర్, గుండ్లపల్లి గ్రామాల్లో 16 ట్రాక్టర్ల బ్యాటరీలు, హైడ్రాలిక్ పట్టీలు దొంలించడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గన్నేరువరం ఎస్‌ఐ, సిబ్బందితో కలిసి సీసీ కెమ రాల ఫుటేజీతో నేరస్థులు వాడిన కారును గుర్తించారు. ఆ కారు ద్వారా నిందితులను పట్టుకున్నారు.. బ్యాటరీల దొంగతనంపై కమిషనరేట్ పరిధిలోని ఐదు పోలీస్‌స్టేషన్‌లలో గన్నేరువరంలో రెండు, ఎల్‌ఎండీలో మూడు, కొత్తపల్లిలో ఒకటి, మానకొండూరులో ఒకటి, శంకరపట్నంలో ఒకటి మొత్తం ఎనిమిది కేసులు నమోదయ్యాయి. 39 బ్యాటరీలు, 25 హైడ్రాలిక్ పట్టీలను దొంగల నుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అతి తక్కువ సమయంలో దొంగలను పట్టుకున్నందుకు కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ, సీఐ స్వామి గన్నేరువరం ఎస్‌ఐ తాండ్ర నరేష్, పోలీస్ సిబ్బందిని అభినందించారు.

చికిత్స పొందుతూ చిన్నారి మృతి

చొప్పదండి, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): దీపావళి రోజున కాలిన టపాసులు మీద పడి గాయపడిన ఓ చిన్నారి చికిత్స పొందుతూ మృతి చెందింది. చొప్పదండికి చెందిన మహేష్, సరిత దంపతులు ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. దీపావళి రోజున మహేశ్ దంపతులు నివాసం ఉంటున్న అపార్ట్మెంట్ కింద పిల్లలు టపాసులు కాల్చుకున్నారు. చల్ల మహేశ్వరి(8) కూడా టపాసులు కాల్చుతుండగా ప్రమాదవశాత్తు మంటలు అంటుకున్నాయి. తీవ్రంగా గాయపడ్డ మహేశ్వరిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది.

అక్రమ వడ్డీ వ్యాపారులపై పోలీసుల కొరడా



సిరిసిల్ల పట్టణంలో దాడులు నిర్వహిస్తున్న పోలీసులు

సిరిసిల్ల క్రైం, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో అనుమతులు లేకుండా వడ్డీ వ్యాపారం, ఫైనాన్స్ నిర్వహిస్తున్న వారిపై పోలీసులు కొరడా ఝుళిపించారు. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా పోలీసులు 24 బృందాలుగా ఏర్పడి దాడులు చేశారు. ఆరుగురుని అదుపులోకి తీసు కున్నారు. వారి వద్ద రూ.80 లక్షల విలువైన 216 డాక్యుమెంట్లు స్వాధీ నం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహజన్ మాట్లా డుతూ జిల్లాలో అనుమ తులు లేకుండా ఫైనాన్స్ నిర్వహించినా, అధిక వడ్డీలతో సామాన్యులను ఇబ్బందులకు గురిచేసినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. అత్యవసర పరిస్థితి, తాత్కాలిక అవస రాల కోసం అధిక వడ్డీలకు అప్పు చేసి తర్వాత చెల్లించలేక ఆత్మహత్య చేసుకోవద్దన్నారు. ప్రభుత్వ అనుమతితో ఫైనాన్స్ నిర్వహించే వారిని మాత్రమే నమ్మాలన్నారు. అక్రమ ఫైనాన్స్ నడిపేవారి వివరాలు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఇవ్వాలన్నారు. డయల్ 100కు సమా చారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

అన్నదాతలకు కోతుల బెడద



ధాన్యం తింటున్న కోతులు

ఎల్లారెడ్డిపేట, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో కోతుల బెడద తీవ్రమైంది. ధాన్యాన్ని ఆరబెట్టుకుంటున్న రైతులు ఇబ్బం దులు పడుతున్నారు. ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లిలో శుక్రవారం రోడ్డుపై ఓ రైతు ఆరబోసిన ధాన్యం కుప్పలపై కోతులు చేరి తినేశాయి. ధాన్యం వద్ద కాపాల ఉన్న వా నరాలు తమ పైకి ఎదురు తిరుగుతున్నాయని రైతులు వాపోతున్నారు. గ్రామాల్లో కోతుల సమస్యను పరిష్కరిం చాలని కోరుతున్నారు.

సొంతూరిపై మమకారం

● చదువుకున్న పాఠశాల అభివృద్ధికి చేయూత ● నిధులు సమకూరుస్తున్న ప్రవాస భారతీయులు



విద్యార్థులతో ఎన్‌ఆర్‌ఐ ఇంద్రసేనారెడ్డి(ఫైల్)

తంగళ్లపల్లి, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): స్వంత ఉరుపై మమకారం.. అఆలు నేర్పి పాఠ శాలపై తరగని మక్కువ.. దశా బ్దకాలంగా పాఠశాలకోసం లక్షల రుపాయాల వెచ్చించి పాఠశాల అభివృద్ధిలో భాగస్వామి అవు తూ పలువురికి ఆదర్శంగా నిల సుస్తున్నారు ఆ ఎన్‌ఆర్‌ఐ సోద రులు. తంగళ్లపల్లి మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన యలాల చిన్నఎల్లారెడ్డి-బాలవ్వ దంపతుల కుమారులు సుభాశ్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, సత్యనారా యణరెడ్డి, భాస్కర్‌రెడ్డి ఉన్నారు. గ్రామంలోనే ప్రభుత్వ పాఠశాల లో విద్యను అభ్యసిస్తున్న క్ర మంలో పెద్ద కుమారుడు సుభా ష్‌రెడ్డి మృతి చెందాడు. ముగ్గురు కుమారుల్లో ఇంద్ర సేనారెడ్డి, సత్యనారయణ రెడ్డి ఉన్నత చదువులు చదివి అమె రికాలో స్థిరపడ్డారు. చిన్న కుమా రుడు భాస్కర్‌రెడ్డి గ్రామంలోనే ఉంటున్నాడు.

● క్రీడా మైదానానికి సొంత స్థలం

తాము చదువుకున్న ప్రభు త్వ పాఠశాల అభివృద్ధికి అమెరి కాలో స్థిరపడ్డ యాలాల ఇంద్ర సేనరెడ్డి, సత్యానాయణరెడ్డి న డుం బిగించారు. మృతి చెంది న తమ సోదరుడు సుభాశ్‌రెడ్డి జ్ఞాపకార్థం పాఠశాల పక్కనే ఉన్న 19 గుంటల స్థలాన్ని క్రీడ మైదానం కోసం అందించారు. మై దానం చుట్టు ప్రహరీ, డయాస్‌ను నిర్మించారు. ఉపాధ్యాయుల కొరత ఏర్పడితే విద్యా వలంటీర్లను ఏర్పాటు చేసి వేతనాన్ని అంది స్తున్నారు. అటెండర్‌ను నియమించి వేత నం అందించారు. పాఠశాల కు రంగులు వేయించారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు క్రీడా సామగ్రిని అందిస్తున్నారు. సోద రులు ఇద్దరు అమెరికాలో ఉన్నత స్థానంలో ఉన్నా సొంతూరిని మరవకుండా తోడ్పాటునందిస్తున్నారు.

● పాఠశాలకు చేయూత నిస్తున్నారు..



యాలాల సోదరులు పాఠశాలకు చేయూత నివ్వడంలో ముందుంటారు. గతంలో ఉపాధ్యాయుల కొరత ఉన్నప్పుడు తాత్కాలికంగా విద్యా వాలీంట ర్లను ఏర్పాటు చేశారు. విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందిస్తున్నారు. పాఠశాల కోసం లక్షల విలువ చేసే స్థలాన్ని విరాళంగా అందించారు.

- లత, ప్రధానోపాధ్యాయురాలు



వితరణగా అందించిన క్రీడా స్థలం, ఏర్పాటు చేసిన డయాస్

క్రైం కార్నర్

దుర్శేడ్‌లో గుడిసె దగ్ధం



పూర్తిగా దగ్ధం అయిన పూరి గుడిసె

కరీంనగర్ రూరల్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ మండ లం దుర్శేడ్ గ్రామంలో ప్రమాదవశాత్తు పూరి గుడిసె దగ్ధం అయ్యింది. గ్రామంలో బుడగ జంగాల కాలనీలో తూర్పాటి కనకమ్మ గుడిసె వేసు కుని కొన్నేళ్లుగా నివాసం ఉంటుంది. శుక్రవారం ఉదయం దేవుళ్ల చిత్ర పటాల వద్ద దీపాలు వెలిగించి బయటకు వెళ్లింది. ప్రమాదవ శాత్తు పూరిగుడిసెకు నిప్పంటుకుని పూర్తిగ దగ్ధం అయ్యింది. ఈ సంఘటన లో కనుకమ్మకు చెందిన తులం బంగారంతో పాటు నగదు, అలాగే 20వేల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని ఆమె తెలిపింది. అధికారులు స్పందించి కనుకమ్మ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

గుర్తుతెలియని వృద్ధుడి మృతి

కరీంనగర్ క్రైం, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో శుక్రవారం ఉదయం గుర్తు తెలియని వృద్ధుడు (70)మృతి చెందినట్లు పోలీస్ అవుట్ పోస్ట్ హెడ్ కానిస్టేబుల్ ప్రభా కర్, రవి తెలిపారు. మృతుడి ఎడమ కాలుకు గాయాని సంబంధించిన బ్యాండెజ్ కట్టి ఉందని తెలిపారు. వృద్ధుడి మృతదేహాన్ని ప్రభు త్వాసుపత్రిలోని మార్చురీ గదిలో భద్రపరిచినట్లు తెలిపారు. మృతుడిని గుర్తించిన వారు టూటౌన్ పోలీసులకు సంప్రదించాలని కోరారు.

గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

సిరిసిల్ల క్రైం, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గుడుంబా స్థావరాలపై ఆకస్మిక దాడులు నిర్వహించినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. శుక్రవారం కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. జిల్లాలో పోలీసు అధికారులు, సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఏకకా లంలో దాడులు చేసినట్లు చెప్పారు. 43 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశామని, 18 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. 12 మందిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

కానిస్టేబుల్‌పై దాడి కేసులో ఒకరికి ఆరు నెలల జైలు శిక్ష

రుద్రంగి, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): రుద్రంగి మండల కేంద్రంలో 2017లో దసరా పండుగ సందర్భంగా విధి నిర్వహణలో ఉన్న కాని స్టేబుల్‌పై దాడి చేసిన వ్యక్తికి ఆరునెలల జైలు శిక్ష, జరిమానా విధిస్తూ వేములవాడ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి తీర్పు వెల్లడించినట్లు చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. 2017లో రుద్రంగి హైస్కూల్ గ్రౌండ్‌లో దసరా ఉత్సవాల సందర్భంగా పోలీస్ కానిస్టేబుల్ ఎండీ ఇంతియాజ్ విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో రుద్రంగికి చెందిన శ్రావణ్ అనే వ్యక్తి కానిస్టేబుల్ విధులకు ఆటంకం కల్గిస్తూ దాడి చేశాడు. కానిస్టేబుల్ ఫిర్యాదుతో అప్పటి ఎస్సై రమేష్ కేసు నమోదు చేసి చార్జిషీట్ దాఖలు చేశారు. శ్రావణ్‌కు శుక్ర వారం వేములవాడ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి 6 నెలల జైలు శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ముత్తారం, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో ముత్తారం మండలం ఓడెడు గ్రామ పంచాయతీలోని వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన చుంచు రమేష్ అనే యువకుడు మృతిచెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రమేష్ తన ద్విచక్రవాహనంపై కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం గుంపుల మానేరు వంతెన దాటుతుండగా వావిలాల ఎక్స్‌రోడ్ వద్ద ఆగి ఉన్న వ్యాన్‌ను ఢీకొట్టడంతో రమేష్ అక్కడికక్కడే మృతిచెందాడు.

కుక్కదాడిలో వృద్ధురాలికి గాయాలు



గాయాలను చూపుతున్న వృద్ధురాలు

ఎల్లారెడ్డిపేట, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేటలో శుక్రవారం ఓ కుక్క దాడిలో వృద్ధురాలు శనిగరపు నర్సవ్వ తీవ్రంగా గాయపడింది. నర్స వ్వ శుక్రవారం ఇంటి ఎదుట కూ ర్చుంది. రోడ్డు పైనుంచి వచ్చిన కుక్క ఒక్కసారిగా ఆమెపై దాడి చేసింది. కుటుంబసభ్యులు మండల కేంద్రం లోని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సిరిసిల్ల ప్రభు త్వాసుపత్రికి తీసుకెళ్లా లని వైద్యులు సూచించారు. దాంతో ఆమెను సిరిసిల్లకు తరలించారు.

గోదావరిలో యువకుడి గల్లంతు



గల్లంతైన యువకుడికి కోసం గాలిస్తున్న గజ ఈతగాళ్లు

మల్లాపూర్, నవంబరు, 8 (ఆంధ్రజ్యోతి) : జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని వేంపల్లివెంకట్రావుపేట గ్రామ శివారులోని గోదావరిలో ఓ యువకుడు శుక్రవారం గల్లంతయ్యాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..రాయికల్ మండలంలోని అయో ధ్య గ్రామానికి చెందిన పాకాల శ్రీవర్ధన్(18) అనే యువకుడు వేంపల్లివెంకట్రావుపేట గ్రామంలో ఓ శుభకార్యానికి కుటుంబ సభ్యుల తో కలిసి వెళ్లాడు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని గోదావరికి వెళ్లి స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు నీటిలో మునిగి గల్లంతయ్యాడు. స్థానికులు, కుటుంబ సభ్యులు వెంటనే గమనించి పోలీసులకు స మాచారం అందించారు. వెంటనే గజ ఈతగాళ్లు గాలింపు చర్యలు చేపట్టినా శ్రీవర్ధన్ ఆచూకీ తెలియలేదు.

జ్వరంతో బాలిక మృతి



నిత్యశ్రీ(ఫైల్)

రాయికల్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి) : జగిత్యాల జిల్లా రాయికల్ మండ లం కుమ్మరిపల్లి గ్రామానికి చెందిన ఉషకుల నిత్యశ్రీ(9)అనే బాలిక జ్వరంతో శుక్రవారం మృతి చెందింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. నిత్యశ్రీ రాయికల్ మండలం ఉప్పుమడుగు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో 9వతరగతి చదువు తోంది. దీపావళి సెలవులకు ఇంటికి వచ్చిన నిత్యశ్రీకి జ్వరం రావడంతో తల్లిదం డ్రులు జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించారు. పరిస్థితి విషమించడంతో అక్కడి వైద్యుల సూచనల మేరకు మూడు రోజుల క్రితం కరీంనగర్‌లోని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శుక్రవారం ఉదయం మృతి చెందింది.

రైతలకు నాణ్యమైన సేవలు అందించాలి

● టీజీఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ మేక రమేశ్‌బాబు

గణేశ్‌నగర్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): రైతులకు మెరుగైన సేవలు అందిస్తామని నార్తర్న్‌పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణా లిమిటెడ్ (టీజీఎన్ పీడీసీఎల్) కరీంనగర్ సర్కిల్ సూప రింటెండింగ్ ఇంజనీర్ మేక రమేశ్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. సులభతరంగా అర్థమయ్యే రీతిలో ఉండేందుకు ఎస్టిమేట్‌కు సంబంధించిన మెటీరియల్ తాలూకు వివరాలు, స్కెచ్ (నక్ష)ను తెలుగులో అందిస్తామని తెలిపారు. రైతులకు వ్యవసాయ ఎస్టిమేట్ కాపీలు తెలుగులో ఉండాలని తమ దృష్టికి తీసుకురావడంతో అందుకు అనుగుణంగా ఇంగ్లీష్‌లో కాకుండా ఇకనుంచి తెలుగులో అందచేస్తా మన్నారు. ఈ వివరాలు, రైతులకు వచ్చే ఎస్ఎంఎస్‌లో లింకు క్లిక్ చేయడం ద్వారా తెలుసుకోవచ్చున్నారు. అలాగే ఎస్ఎంఎస్ కూడా తెలుగులోనే పంపిస్తామని తెలిపారు. రైతులకు మరింత నాణ్యమైన సేవలు అందించే దిశగా ఎస్పీడీసీఎల్ కంపెనీ కార్యాచరణ చేపట్టిం దని అన్నారు. విద్యుత్ అధికారులు వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి అక్కడ ఉన్న విద్యుత్ సమస్యలను పొలంబాట కార్యక్రమం ద్వారా పరిష్కరిస్తామని తెలిపారు. వంగిన స్థంబాలు, లూజ్‌లైన్లను సరిదిద్దుతున్నామని తెలిపారు. మోటార్లకు కెపాసిటర్లు పెట్టుకోవాలని రైతులకు అవగాహనా కల్పిస్తున్నామని, కెపాసిటర్లు అమర్చడం ద్వారా మోటార్లు మరింత కాలం మన్నికగా ఉండేందుకు దోహదపడు తాయన్నారు. లోవోల్టేజ్ సమస్య ఉండదన్నారు. ఆటోస్టార్టర్లు కూడా తొలగించాలని విజ్ఞప్తి చేశారు. రైతులకు మెరుగైన నాణ్యమైన సేవలు అందించడానికి సంస్థ కట్టుబడి ఉందన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా 1912 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు.

మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే జ్యోతి దేవి మృతి

అనారోగ్యంతో ఇటీవల ఆస్పత్రిలో చేరిక



మెట్‌పల్లి టౌన్/కోరుట్ల రూరల్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతిదేవి అలియాస్ జ్యోతక్క శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. మూడు రోజుల క్రితం జ్యోతిదేవి అస్వస్థతకు గురవ్వడంతో కుమారులు చికిత్స నిమిత్తం బెంగుళూర్‌లోని ఓ ఆసుపత్రిలో చేర్పించారు. శుక్రవారం గుండెపోటు రావడంతో ఆస్పత్రిలోనే మృతి చెందారు. మెట్‌పల్లి నియోజకవర్గంలో కొమిరెడ్డి రాములు-జ్యోతి దేవి దంపతులు కాంగ్రెస్ పార్టీలో ఉండి రాజకీయంగా ఎదిగారు. జ్యోతిదేవి వెంకటరావుపేట ఎంపీటీసీగా గెలిచి మెట్‌పల్లి ఎంపీపీగా బాధ్యతలను నిర్వహించారు. అదే సమయంలో మెట్‌పల్లి ఎమ్మెల్యేగా ఉన్న చెన్నమనేని విద్యాసాగర్‌రావు కరీంనగర్ ఎంపీగా గెలుపొందడంతో మెట్‌పల్లి ఎమ్మెల్యే పదవికి విద్యాసాగర్‌రావు రాజీనామా చేశారు. దీంతో 1998లో మెట్‌పల్లి నియోజకవర్గంలో ఉప ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో జ్యోతి దేవి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి బీజేపీ అభ్యర్థి వెంకటరమణారెడ్డిపై సుమారు 4వేల ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అనంతరం ఏఐసీసీ సభ్యురాలిగా కొనసాగారు. 33 శాతం మహిళా రిజర్వేషన్ కోసం అప్పుడు ఢిల్లీలో ధర్నా నిర్వహించి మహిళలను చైతన్యవంతులను చేశారు. 14 నెలలు ఎమ్మెల్యే పదవిలో ఉండి మెట్‌పల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను నిర్వహించి నియోజకవర్గ ప్రజలకు దగ్గరయ్యారు. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గ, మహిళల సమస్యల పరిష్కారానికి నిత్యం కృషి చేశారు. న్యాయ విద్య అభ్యసించిన కొమిరెడ్డి జ్యోతి దేవి కొంతకాలం మెట్‌పల్లి కోర్టులో ప్రాక్టీస్ చేశారు. మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు కూడా న్యాయవాది. ఆమె కొడుకులు కొమిరెడ్డి కరం, కొమిరెడ్డి విజయ్ అజాద్, కొమిరెడ్డి కపిల్ ముగ్గురిని కూడా న్యాయ విద్య చదివించారు. జ్యోతి మరణించడంతో నియోజకవర్గంలో తీవ్ర విషాదం నెలకొంది. ఆమె భర్త మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు ఏడాది క్రితం మృతి చెందారు. జ్యోతి దేవి అంత్యక్రియలు ఆదివారం మెట్‌పల్లి పట్టణంలో నిర్వహించనున్నట్లు సమాచారం.

నాట్యం.. నటన



ఐదేళ్ల వయస్సు నుంచే శాస్త్రీయ నృత్యాన్ని అభ్యసించి పట్టు పెంచుకుంది. జాతీయ, అంతర్జాతీయ ప్రదర్శనలు ఇచ్చి పలువురి ప్రశంసలు అందుకుంది. అక్కడి నుంచి సినిమా రంగంవైపు అడుగులు వేసింది. ఆమె నటనకు మెచ్చిన దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి బాహుబలిలో కుంతల దేశపు రాణిగా అవకాశమిచ్చారు. ఈ పాత్ర ఆమె మంచి గుర్తింపు తెచ్చింది. చిత్రసీమలో తనదైన ముద్రను వేసింది హుజూరాబాద్ మండలం బోర్నపల్లికి చెందిన వేముగంటి ఆశ్రిత. నటన, నాట్యానికే పరిమితం కాకుండా సామాజిక రంగంపైనా దృష్టి సారించింది.

నాట్యంలో వివిధ ప్రదర్శనలు ఇస్తున్న వేముగంటి ఆశ్రిత



బాహుబలి-2 సినిమాలో అనుష్కతో వేముగంటి ఆశ్రిత

- సినిమా రంగంలో బోర్నపల్లి వాసి
- బాహుబలిలో పాత్రతో గుర్తింపు పొందిన ఆశ్రిత వేముగంటి
- కళా రంగం... సామాజిక రంగంలో తనదైన ముద్ర

హుజూరాబాద్‌రూరల్, నవంబరు 8: సినిమా రంగంలో ప్రవేశించాలంటే ఒక సాహసం.. ఆ రంగంలో రాణించాలంటే కష్టంతో పాటు అదృష్టం కలిసి రావాలి.. ఈ వ్యాఖ్యాన్ని నిజం చేస్తూ.. ఎవరి సహాయం తీసుకోకుండా సినిమా రంగంలో అడుగులు పెట్టిన ఆ యువతి తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకోగా.. తన ప్రతిభను సినిమా రంగానికే పరిమితం చేయకుండా తన చేతనంత సహాయం చేయాలన్న లక్ష్యంతో సామాజిక రంగంలో కూడా రాణిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుంది. హుజూరాబాద్ మండలం బోర్నపల్లిలో జన్మించి కళ, సామాజిక రంగాల్లో రాణిస్తున్న వేముగంటి ఆశ్రితపై ప్రత్యేక కథనం.

● కుటుంబ నేపథ్యం...

హుజూరాబాద్ మండలం బోర్నపల్లికి చెందిన వేముగంటి రమేష్-డాక్టర్ గీతకు కుమారుడు అక్షయ్, కూతురు ఆశ్రితలు ఉన్నారు. రమేష్ వృతిరీత్యా కార్పొరేట్ ట్రైనర్‌గా విధులు నిర్వహిస్తుంగా డాక్టర్ గీత హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో మెడికల్ సైన్స్ డీన్‌గా పనిచేస్తున్నారు. సౌత్‌జోన్ హెడ్ జీఈ ఎలక్ట్రికల్ ప్రొడక్ట్ మేనేజర్ రఘుతో వేముగంటి ఆశ్రిత వివాహం జరిగింది.



వైఎస్సార్ బయోపిక్ చిత్రంలో విజయమ్మ పాత్రలో..

● సామాజిక రంగం వైపు అడుగులు

ఓ వైపు సినిమా రంగంలో రాణిస్తూనే మరోవైపు తనవంతు బాధ్యతగా సహాయం చేసేందుకు రోసీ కాన్వెంట్ పాఠశాలలో అల్యూమిని సభ్యురాలిగా చేరి సామాజిక కార్యమాలను నిర్వహిస్తున్నారు. మహిళా సాధికారత, బాలికల విద్య ప్రాధాన్యంపై అవగాహన కల్పిస్తున్నారు. హైద్రాబాద్ నగరంలో నిర్వహించే పలు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.

● భరత నాట్యం, కూచిపూడితో జాతీయ స్థాయిలో గుర్తింపు

ఐదేళ్ల వయస్సులో నుంచి వేముగంటి ఆశ్రిత శాస్త్రీయ నృత్యాన్ని నేర్చుకోవడం ప్రారంభించింది. కూతురిలో ఉన్న ప్రతిభను గుర్తించిన తల్లి ప్రముఖ నాట్య శిక్షకురాలు ప్రియా కార్తికేయన్, రాజేశ్వరి సాయినాథ్ వద్ద సాంప్రదాయ కళ, భరతనాట్యంలో ఆధునాతన శిక్షణ ఇప్పించారు. దీంతో కళా రంగంపై మక్కువ పెంచుకున్నారు. హైద్రాబాద్, చెన్నై, బెంగు ళూర్ వంటి ప్రధాన నగరాల్లో ప్రదర్శనలు ఇచ్చారు. మలేసియాలోని కౌలాలంపూర్‌లో మొదటి అంతర్జాతీయ ప్రదర్శన ఇచ్చారు. యూఎస్‌లో రెండు అంతర్జాతీయ ప్రదర్శనలు సైతం ఇచ్చారు. ప్రముఖనటుడు, దర్శకుడు కె విశ్వనాథ్ ఆమె ప్రదర్శనకు యాంకర్‌గా వ్యవహరించారు. ఈటీవీలో విశ్వనాథా మృతం, వనిత టీవీలో కలయశస్వీ షోలో ఆమె పాల్గొన్నారు.

● బాహుబలి-2, వైఎస్సార్ బయోపిక్‌లతో గుర్తింపు

ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన బాహుబలి-2 చిత్రంలో కుంతల దేశపు మహారాణి పాత్రకోసం దర్శకుడు రాజమౌళి వేముగంటి ఆశ్రితను ఎంపిక చేశారు. పాత్రకు సంపూర్ణ న్యాయం చేయడంతో ఆమె పలువురి ప్రశంసలు అందుకున్నారు. ఆమె నటనను చూసిన వైఎస్సార్ బయోపిక్ చిత్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సతీమణి పాత్రలో చాలా బాగా నటించారని ఆచిత్రాన్ని తిలకించిన షర్మిలా, విజయమ్మ ప్రశంసించారు. క్రాక్ మూవీలో విలన్ పాత్రలో నటించి పలువురి ప్రశంసలు అందుకున్నారు.



దర్శక ధీరుడు విశ్వనాథ్‌తో వేముగంటి ఆశ్రిత

న్యూస్ బాక్స్

పుచ్చకాయపై సీఎం రేవంత్‌రెడ్డి చిత్రం



సీఎం ముఖ చిత్రాలతో కళాకారుడు అనిల్

ఎల్లారెడ్డిపేట, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మండల కేంద్రానికి చెందిన కార్వింగ్ కళాకారుడు శ్యామంతుల అనిల్ పుచ్చకాయలపై సీఎం రేవంత్‌రెడ్డి చిత్రం తీర్చిదిద్ది అభిమానం చాటుకున్నాడు. శుక్రవారం 30 నిమిషాల వ్యవధిలో రెండు పుచ్చకాయలపై రేవంత్‌రెడ్డి చిత్రాన్ని వేశాడు. ఈ సందర్భంగా కళాకారుడు అనిల్‌ను కాంగ్రెస్ నాయకులు అభినందించారు.

సిరిసిల్ల నేతన్నలకు ఉపాధి కల్పించాలి

సిరిసిల్ల రూరల్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల నేతన్నలకు ఉపాధి కల్పించాలని, ప్రస్తుతం అందిస్తున్న సబ్సిడీని మరింత పెంచాలని తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ డిమాండ్ చేశారు. సిరిసిల్ల పట్టణంలోని భావనారుషినగర్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ చేనేత ఐక్యవేదిక జిల్లా కార్యాలయాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఖిల్లాగా పేరొందిందని గతంలో సరైన ఉపాధి లేక మరమగ్గాల కార్మికులు ఆత్మహత్యలు చేసుకునే వారని అన్నారు. ఆత్మహత్యల నివారణ కోసం గత ప్రభుత్వాలు, ఇక్కడి కార్మికులు, నేతన్నలకు ఉపాధిని కల్పించి ఆదుకున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 11 నెలలుగా నేతన్నలకు ఉపాధి కల్పించడం లేదని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీగాధ మైసయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటుకు మహేష్, కౌన్సిలర్ పత్తిపాక పద్మ, బీజేపీ నాయకులు ఊరగొండ రాజు, గుడ్ల విష్ణు, చేనేత కళాకారుడు యెల్డి హరిప్రసాద్, గుజ్జెతార, మాజీ సర్పంచ్ సంధ్యారాణి, సిరిసిల్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

జీవో 29ను ప్రభుత్వం సవరించాలి



మాట్లాడుతున్న రాగుల రాములు

సిరిసిల్ల టౌన్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముందుగా 29వ జీవోను సవరించిన తర్వాతే ఎస్సీ వర్గీకరణకు వెళ్లాలని మాల మహానాడు జాతీయ కార్యదర్శి రాగుల రాములు అన్నారు. శుక్రవారం సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. జీవోతో బీసీలకు నష్టం వాటిల్లుతోందన్నారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పేద దళిత (మాలలు)ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్నారు. సుప్రీం కోర్టు తీర్పు వెలువడగానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎస్సీ రిజర్వేషన్లను అమలు చేస్తామన్నారని గుర్తు చేశారు. దీన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 23న రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మాలల ఆధ్వర్యంలో ర్యాలీ, భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మాజీ ఎంపీపీ బొల్లు మాల శంకర్, మాజీ కౌన్సిలర్ సిరిగిరి రమేష్, నాయకులు పాల్గొన్నారు.

కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

● చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యం

కొడిమ్యాల, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి) : వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి కోతలు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేయాలని చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని నాచుపల్లి జేఎన్‌టీయూలో 2024-2025 సీజన్ ధాన్యం సేకరణపై అదనపు కలెక్టర్ లతతో కలిసి జిల్లా అధికారు లతో, మిల్లర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు తూకం వేయాలన్నారు. కోతలు విధిస్తే చర్యలు తప్పవన్నారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలోనే అమ్మాలన్నారు. దళారులను నమ్మి తక్కువ ధరకు అమ్ముకొని నష్టపోవద్దన్నారు.

ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. అధికారులు కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అంతకు ముందు అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైస్‌మిల్లర్లు వచ్చిన ధాన్యాన్ని వెంటనే దించుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూస్తామన్నారు. కొనుగోలు కేంద్రాలలో అధికారులకు రైతులు సహకరించాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో డీఎస్‌వో జితెందర్ రెడ్డి, డీఎం జితేంద్రప్రసాద్, కొడిమ్యాల, మల్యాల తహసీల్దార్లు రమేష్, మునీందర్, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ నర్సింహస్వామి, కొడిమ్యాల, మల్యాల మండలాల రైస్ మిల్లర్లు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు జీవన్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రాజనర్సింగరావు, నాయకులు మహిపాల్‌రెడ్డి, శ్రీనివాస్, ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు.

వృద్ధుల్లో మనోభావాలు నింపేందుకు అవగాహన సదస్సులు

సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్



మాట్లాడుతున్న రాష్ట్ర కార్యధర్శి హరి ఆశోక్ కుమార్

కోరుట్ల, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి) : వృద్ధుల్లో మనోభావాలు నింపేందుకు ప్రత్యేక అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలో కోరుట్ల డివిజన్ సీనియర్ సిటీజన్స్ కార్యాయలంలో వృద్ధుల ఆత్మహత్య నివారణ - పిల్లల బాధ్యత అనే అంశంపై ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించి పలు అంశా లను వివరించారు. వృద్ధుల ఆత్మహత్య నివారణకు వారి పిల్లలు బాధ్యత వహించాలన్నారు. స్వంత ఇండ్ల నుంచి వెళ్లగొట్టడం, వృద్ధుల సంరక్షన గృహా లు, ఆనాధ శరణాలయాలలో నెట్టి వేయడంతో తీవ్ర మానసిక వేదకు గురయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వాటి నివారణపై ప్రత్యేక అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఆత్మహత్యలు నివారించడానికి ఒక మానసిక నిపుణుడిని నియమించాలని అన్నారు. ఈ సదస్సులో సిటిజన్స్ సభ్యులు పబ్బా శివానం, గంటేడి రాజ్‌మోహన్, లక్ష్మీనారాయణ, ఎండి సైపోద్దీన్, వెల్మల ప్రకాష్ రావు, సాభితలీ, చిలుక గంగారాం, రాజయ్యలతో పాట పలువురు పాల్గొన్నారు.

ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తపడాలి

ఏడీఈ జవహర్‌లాల్ నాయక్



మోతె లో పొలంబాట నిర్వహిస్తున్న విద్యుత్ అధికారులు

జగిత్యాలరూరల్,నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ ప్రమాదాలబారి నపడకుండా జాగ్రత్త పడాలని ఏడీఈ జవహర్ లాల్‌నాయక్ రైతులకు సూచించారు. జగిత్యాల మండలంలోని మోతె గ్రామంలో శుక్రవారం విద్యుత్ అధికారులు పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల పొలాల వద్దకు వెళ్లి విద్యుత్ ప్రమాదాల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జవహర్‌లాల్‌నాయక్ మాట్లాడుతూ రైతులు ట్రాన్స్‌ఫార్మర్ల ఫ్యూజులు ముట్టవద్దని, ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉన్నందున ఎలాంటి సమస్యలు వచ్చిన విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకువస్తే సమస్యను పరిష్కారిస్తారని తెలిపారు.

పొలాల చుట్టూ అక్రమంగా కంచెలు ఏర్పాటు చేయరాదని, పొలాల వద్ద రైతులు స్టార్టర్లు, ఫ్యూజ్‌లు నాణ్యతగా ఉండేవి ధంగా చూసుకోవాలని రైతులను కోరారు. ఈకార్యక్రమంలో ఏఈ శ్రీధర్, లైన్‌ఇన్ స్పెక్టర్ రాజయ్య, లైన్‌మెన్ రవి, అసిస్టెంట్ లైన్ మెన్ శివశంకర్, మాజీ ఎంపీటీసీ రాజశేఖర్ రెడ్డి, రైతుసంఘంనాయకులు సదాశివరావు, రాజేశ్వర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

వెల్గటూర్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి) : మండలం లోని చెగ్యాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక అయినట్లు ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, పీడీ మహేష్ తెలిపారు. ఈనెల 5న కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన జోనల్ లెవెల్ 14 సంవత్సరాల బాల బాలికల పోటీలలో సమీర, సాయి చరణ్, మల్లికార్జున్ లు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. ఈనెల 8 నుంచి 10 వరకు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలలో విద్యార్థులు పాల్గొననున్నట్లు తెలిపారు. పాఠశాల నుంచి ముగ్గురు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సామల కవిత, కమిటీ సభ్యులు, ఉపాధ్యాయ బృందం, గ్రామస్థులు అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపిక

మెట్‌పల్లి రూరల్, నవంబర్, 8 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు మండలంలోని వెల్లుల గ్రామానికి చెందిన విద్యార్థి బబ్బిలి అక్షయ్ ఎంపికైనట్లు నిర్వహకుడు మరిపెల్లి ప్రవీణ్ తెలిపారు. శుక్రవారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోని ప్రధానోపాధ్యాయుడు నర్సాగౌడ్, కొమరయ్యలతో పాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలో అండర్-17 బాలుర వి భాగంలో బబ్బిలి అక్షయ్ ఉత్తమ ప్రతిభ కనబరిచి గెలిపొందాడు. పోటీల్లో ప్రతిభ కనబరించిన విద్యార్థి అక్షయ్‌ను నిర్వాహకులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు.

వైకుంఠధామంలో కనీస వసతులు కరువు

- నీరు లేక ఇబ్బందులు.. వాగులో స్నానాలు
- ఇబ్బంది పడుతున్నగ్రామస్థులు



వైకుంఠ దామంలో పని చేయని బోరు

కరీంనగర్ రూరల్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ మండలం దుర్శేడ్ గ్రామ వైకుంఠధామంలో కనీస వసతులు లేక గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దహన సంస్కరాల తర్వాత స్నానం చేసేందుకు నీరు కూడా అందించలేని పరిస్థితి నెలకొంది. దీంతో గ్రామస్థులు పక్కనే ఉన్న వాగులో స్నానాలు చేస్తున్నారు. కరంట్ మోటార్ పనిచేయక రెండు నెలలు గడిచినా అధికారులు పట్టించుకోవడం లేదు. వైకుంఠ ధామంలో పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగాయి. దీంతో పాములు, తేళ్లు సంచరిస్తున్నాయి. అధికారులు వైకుంఠ ధామంలో సౌకర్యాలు కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు.



పిచ్చిమొక్కలతో దర్శనమిస్తున్న వైకుంఠదామం

నియామకం

సుభాష్‌నగర్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యువజన విభాగం జిల్లా కన్వీనర్‌గా కందుకూరి సాయికృష్ణను నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన వారందరికి సాయికృష్ణ కృజ్ఞతలు తెలిపారు.

కుక్కలను చూసి పరుగెత్తవద్దు

కరీంనగర్ టౌన్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): రోడ్లపై వెళ్తున్నపుడు కుక్కలు కనిపిస్తే వాటిని చూసి పరిగెత్తవద్దని, వీధి కుక్కలతో ఆటలాడవద్దని పశుసంవర్ధకశాఖ డీడీ రవికుమార్ సూచించారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఓల్డ్ హైస్కూల్‌లో వీధికుక్కలు, కోతుల బెడదపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధి కుక్కలతో జాగ్రాతగా ఉండాలన్నారు. చిన్నపిల్లల తల్లి కుక్కకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి అశోకొరెడ్డి, డీసీఈబీ కార్యదర్శి స్వదేశ్‌కుమార్, ప్రధానోపాధ్యాయుడు షేక్ చాంద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

భగత్‌నగర్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): కొత్తపల్లి మండలం చింతకుంటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పురమల్ల శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మడుపు మోహనాచారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌ను కలిసిన 'అల్ఫోర్స్' నరేందర్‌రెడ్డి

కరీంనగర్ టౌన్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి నరేందర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని టీపీసీసీ చీఫ్ నివాసానికి వెళ్లి ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులు, ఎమ్మెల్సీ ఓటరు నమోదు, ఎన్నికలు తదితర అంశాలపై వారివురు కొద్దిసేపు చర్చించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

జిల్లా వ్యాప్తంగా సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్‌చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. రక్తదాన శిబిరాలు, అన్నదానం నిర్వహించారు. ఆస్పత్రుల్లో రోగులకు పండ్లను పంపిణీ చేశారు.

కరీంనగర్ కల్చరల్/కరీంనగర్‌క్రైం/కరీంనగర్ టౌన్/కరీంనగర్ రూరల్, /భగత్‌నగర్ నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): నగరంలోని గ్రంథాలయంలో గ్రంథాల య సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. సుమారు విద్యార్థులు, పోటీ పరీక్షల అభ్యర్థులకు అన్నదానం జరిగింది. అతిథులుగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆకారపు భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు. డీసీసీ కార్యాలయంలో, నగర కాంగ్రెస్ కార్యాలయంలో, తెలంగాణ చౌక్‌లో జరిగిన వేడుకల్లో మానకొండూరు ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, నియోజకవర్గ ఇన్‌చార్జి పురుమల్ల శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ పాల్గొన్నారు. నగరంలోని కరీముల్లా షా సాహెబ్ ఖాద్రి రహమతుల్లా అలైహి దర్గాలో ప్రార్థన నిర్వహించారు. నగరంలోని బాలికల హాస్టల్లో విద్యార్థినులకు కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి పండ్లు పంపిణీ చేశారు. నగరంలోని సీఎస్ఐ వెస్లీ చర్చిలో టీపీసీసీ మాజీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముల్కల ప్రవీణ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆకుల ఉదయ్ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డు లోని వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. కార్ఖానా గడ్డలోని వృద్ధులు, వికలాంగుల ఆశ్రమంలో టీపీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్, బిస్కెట్లు పంపిణీ చేశారు. నగరంలోని అర్బన్ బ్యాంకులో బ్యాంకు అసోసియేషన్ చైర్మన్ విలాస్‌రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్‌కుమార్ కట్ చేసి కేక్, స్వీట్లను పంపిణీ చేశారు. కరీంగనర్ మండలం తీగలగుట్టపల్లి కొనుగోలు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మూల వెంకట రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్‌కట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో, బొమ్మకల్‌లో జరిగిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పురమల్ల శ్రీనివాస్ కేక్‌కట్ చేశారు. కొత్తపల్లి మండలం చింతకుంటలోని ఎల్లమ్మ, దుర్గమాత దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆరపల్లి గ్రామంలో 20వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఎట్టెపు వేణు వేడుకలు నిర్వహించారు.


డీసీసీ కార్యాలయంలో కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి, నాయకులు

కరీంనగర్ అర్బన్: సీఎం రేవంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా రాష్ట్ర హౌజ్ ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

హుజూరాబాద్/చొప్పదండి/తిమ్మాపూర్/శంకరపట్నం/సైదాపూర్/ఇల్లందకుంట/వీణవంక/మానకొండూర్/రామడుగు/గంగాధర/ గన్నేరువరం/ చిగురుమామిడి/జమ్మికుంట రూరల్: హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. చొప్పదండిలో రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. తిమ్మాపూర్ మండలం అల్గునూర్ చౌరస్తాలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కేక్‌కట్ చేసి స్వీట్ల పంపిణీ చేశారు శంకరపట్నంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గోపగోని బసవయ్య, టీపీసీసీ మెంబర్, మాజీ జడ్పీటీసి బత్తిని శ్రీనివాస్‌గౌడ్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. సైదాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దొంత సుధాకర్ కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. జాగీర్‌పల్లి గ్రామంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పారపు అనీల్ ఆధ్వర్యంలో హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇల్లందకుంట సీతారామచంద్ర స్వామి ఆలయంలో కాంగ్రెస్ నాయకులు పూజలు చేశారు. సిరిసేడులో కాంగ్రెస్ నాయకుడు వంగ రామకృష్ణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. వీణవంక మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. మానకొండూర్ పల్లెమీద బస్టాండ్ వద్ద కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. రామడుగు మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొమ్మరవేణి తిరుపతి ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. గంగాధరలో అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మహిళా నాయకురాళ్లు పండ్లను పంపిణీ చేశారు. గన్నేరువరంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. చిగురుమామిడి మండల వ్యాప్తంగా నాయకులు కేక్‌లు కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. జమ్మికుంట పట్టణంతో పాటు మండలవ్యాప్తంగా సీఎం జన్మదిన వేడుకల ను నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.

సర్వే 'సమగ్ర'మేనా?

(5వ పేజీ తరువాయి)

ఆయా ఇంట్లో ఎన్ని కుటుంబాలు ఉన్నాయి... ఆ కుటుంబ సంఖ్య తెలుసుకొని ఆ ఇంటికి స్టిక్కరింగ్ చేయాలని నిర్దేశించింది. ఇంటికి స్టిక్కరింగ్ చేసిన తర్వాత కుటుంబాల సంఖ్యను బట్టి 150 కుటుంబాలకు ఒక్కరు చొప్పున ఎన్యూమరేటర్లను నియమించి ఈనెల 9 నుంచి 30వ తేదీ వరకు సమగ్ర సమాచారంతో సర్వే పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలోని 15 మండలాలు, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్, జమ్మికుంట, హుజురాబాద్, చొప్పదండి, కొత్తపల్లి మున్సిపాలిటీలను 1,958 ఎలక్ట్రోల్ బ్లాక్‌లుగా విభజించి, సర్వేను పకడ్బందీగా నిర్వహించేందుకు 1,964 మంది ఎన్యూమరేటర్లను, 207 మంది సర్వేయర్లను నియమించారు. మున్సిపాలిటీల్లో కమిషనర్లు, మండలాల్లో తహసీల్దార్లు, ఎమ్యూనరేటర్లు, సర్వేయర్లను, ప్రత్యేకాధికారులను నియమించుకుని శిక్షణ ఇచ్చారు. శిక్షణ అనంతరం ఈనెల 6 నుంచి ఇంటింటికి వెళ్లి కుటంబాల వివరాలను సేకరించి స్టిక్కరింగ్ చేస్తున్నారు. 8వ తేదీ సాయంత్రంలోగా స్టిక్కరింగ్ పూర్తి చేయాల్సి ఉండగా కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో చాలా మేరకు కుటుంబాల వివరాలను సేకరించలేదు. మండలాలు, గ్రామాల్లోనూ కుటుంబాల వివరాల సేకరణ పూర్తికాలేదని చెబుతున్నారు. దీంతో స్టిక్కరింగ్ అయిన ప్రాంతాల్లో సర్వే చేపడుతూనే మరోవైపు సమాచార సేకరణను శనివారం నుంచి ప్రారంభించి, గడువులోగా పూర్తి చేయవచ్చని అధికారులు ఆలోచిస్తున్నట్లు తెలిసింది. శుక్రవారం సాయంత్రం వరకు మండలాలకు సర్వేకు సంబంధించిన ప్రశ్నావళి చేరకపోవడంతో శనివారం సర్వేపై గందరగోళం నెలకొందని ఉద్యోగులు చెబుతున్నారు. ఓవైపు ప్రజలకు సందేహాలు, మరోవైపు ఇలాంటి గందరగోళ పరిస్థితుల మధ్య సర్వే ఎలా జరుగుతుందోననే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

తెలంగాణ చేనేత ఐక్య వేదిక సాంస్కృతిక విభాగ సారథిగా గుండేటి రమేశ్



కరీంనగర్ టౌన్, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర సాంస్కృతిక విభాగ సారథిగా కరీంనగర్‌కు చెందిన గుండేటి రమేశ్ నియమితులయ్యారు. సినీ నేపథ్య, జానపద గాయకుడు, కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడిగా కొనసాగుతున్న రమేశ్‌ను సాంస్కృతిక విభాగ చైర్మన్‌గా నియమిస్తూ శుక్రవారం తెలంగాణ చేనేత ఐక్య వేదిక అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. గుండేటి రమేశ్ నియామకంపై పద్మశాలి కులస్తులు హర్షం వ్యక్తం చేశారు.

గన్నేరువరంలో విదేశీయుల పర్యటన

గన్నేరువరం, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో పలువురు అమెరికా దేశస్థులు శుక్ర వారం పర్యటించి ఇక్కడి సాంప్ర దాయాలను పరిశీలించారు. అమెరికాలో స్థిరపడ్డ ద్వారంపూడి రాజీవ్ రతన్‌రెడ్డి తన అమ్మమ్మ ఊరైన గన్నేరువరానికి అమెరికాకు చెందిన తన నలుగురు మిత్రులను పర్యటనకు తీసుకొచ్చాడు. వీరికి గ్రామానికి చెందిన రైతు హక్కుల సాధన సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లెల జగన్మోహన్, మండల అధ్యక్షుడు పుల్లెల రాము స్వాగతం పలికి సన్మానించారు. గ్రామంలోని వ్యవసాయ పనులను, ఊర చెరువును, గ్రామశివారులోని ఎల్ఎండీ బ్యాక్ వాటర్‌ను విదేశీయులకు చూపించారు. విదేశీయులు గంగిరెద్దులతో, మేక పిల్లలతో సెల్ఫీలు దిగుతూ సంతోషం వ్యక్తం చేశారు.


గంగిరెద్దుతో విదేశీయులు

దంత ఆరోగ్యంపై అవగాహన

కరీంనగర్ రూరల్, నవంబర్8(ఆంధ్రజ్యోతి): కరీంనగర్ మండలం బొమ్మకల్‌లోని బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో దంత ఆరోగ్యంపై అవగాహన శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేకే మల్టీ స్పెషాలిటి డెంటల్ క్లినిక్ నుంచి డెంటల్ సర్జన్, ఇంప్లాంటాలజిస్ట్ డాక్టర్ సిఫాలీ నేతృత్వంలో దంత వైద్య శిబిరంలో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో విద్యార్థులకు నోటి శుభ్రత ప్రాముఖ్యం గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, వైద్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్ డిగ్రీ కళాశాలలో ఏఐపై అవగాహన సదస్సు


అవగాహన సదస్సులో పాల్గొన్న కరస్పాండెంట్ రవీందర్‌రెడ్డి, ప్రతినిధులు

భగత్‌నగర్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): అల్ఫోర్స్ మహిళా డిగ్రీకళాశాలలో ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్) యాత్ర అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. నగరంలోని అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం, స్వేచ్ఛా ఆర్గనైజేషన్, టాస్క్ సంయుక్త ఆధ్వర్యంలో ఏఐ యాత్రపై అవగాహన శిబిరాన్ని కళాశాల కరస్పాండెంట్ రవీందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం బీబీఏ (ఆర్టిఫిషియల్ ఇంటలెజెన్స్) బీఎస్సీ (డేటా సైన్స్) విద్యార్థినులు మాత్రం కాకుండా కోర్సుకు సంబంధం లేకుండా టెక్నికల్‌గా ఏఐ నాలెడ్జిని ప్రతి రంగం వారు ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో టాస్క్ రీజినల్ కో-ఆర్డినేటర్ గంగాప్రసాద్, ఐఐటీ హైదరాబాద్ రీసెర్చ్ స్కాలర్ వామన్ అఖల్, నిఖిల్ ఆనంద్, హర్షిత, కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు 'పారమిత' విద్యార్థుల ఎంపిక


విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్

కరీంనగర్‌స్పోర్ట్స్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ పాఠశాలల క్రీడా సమాఖ్య (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో ఈనెల 9, 10 తేదీల్లో మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో నిర్వహించనున్న 68వ తెలంగాణ రాష్ట్రస్థాయి అండర్-14(బాలురు)చెస్ చాంపియన్ షిప్ పోటీలకు పారమిత హెరిటేజ్ పాఠశాల ఏడో తరగతి విద్యార్థి కశ్యప్ ఎంపికయ్యాడు. అలాగే ఖమ్మం జిల్లా కల్లూరులో నిర్వహించనున్న 68వ రాష్ట్రస్థాయి అండర్-17 (బాలికలు)ఖో-ఖో ఛాంపియన్‌షిప్ పోటీలకు పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని బి శ్రీలేఖ ఎంపికయ్యారని పాఠశాల హెచ్ఎం గోపికృష్ణ తెలిపారు. ఇటీవల ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి ఎంపిక పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కశ్యప్, శ్రీలేఖ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులను పాఠశాలల చైర్మన్ డాక్టర్ ఇ ప్రసాద్‌రావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్‌రావు, రశ్మిత, ప్రసాద్ అభినందించారు.

జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు 'అల్ఫోర్స్' విద్యార్థిని


విద్యార్థిని అభినందిస్తున్న నరేందర్‌రెడ్డి

భగత్‌నగర్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థిని కె వందన ఎంపికయ్యారు. శుక్రవారం కొత్తపల్లి అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలల ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విద్యార్థిని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్‌రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి పోటీల్లో వందన అత్యుత్తమ ప్రదర్శనతో రాష్ట్రస్థాయిలో పతకంతో పాటు, మధ్యప్ర దేశ్‌లో నిర్వహించే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనడానికి అర్హత సాధించా రని తెలిపారు.

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట అల్ఫోర్స్ పాఠశాలలో 9వ తరగతి చదువుతునన వైష్ణవి అనే విద్యార్థినీ రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైంది.

ముగిసిన అధ్యయనోత్సవాలు.. నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

కరీంనగర్ కల్చరల్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): నగరంలోని వావిలాలపల్లిలో గల శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో 27వ వార్షికోత్సవంలో భాగంగా శుక్రవారం ఉదయం ద్రవిడ వేదప్రబంధ పారాయణం, సాయంత్రం పరమపదోత్సవంతో అధ్యయనోత్సవాలు ముగిసాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మేచినేని అశోక్‌రావు, కార్పోరేటర్ మేచినేని వనజ, ప్రధానార్చకుడు సముద్రాల సత్యనారాయణాచార్యులు, ఆలయ కమిటీ బాధ్యులు, భక్తులు పాల్గొన్నారు. శనివారం ఉదయం 8 గంటల నుంచి విశ్వక్సేనారాధన, బ్రహ్మకలశ స్థాపన, అగ్నిప్రతిష్ఠ, ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. సోమవారం జరిగే బ్రహ్మోత్సవ కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని తరించాలని నిర్వాహకులు కోరారు.

అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి

కరీంనగర్ క్రైం, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): విద్యార్థినులు యువతులు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ మహిళా పోలీస్‌స్టేషన్ సీఐ, షీటీం ఇన్‌చార్జి పి శ్రీలత అన్నారు. శుక్రవారం షీటీం ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ పి శ్రీలత ఆధ్వర్యంలో రాంగనర్ ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులతో అమ్మాయిలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. షీటీం సేవలు ఎల్లప్పుడు బాధితులకు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో షీటీం ఏఎస్ఐ టి విజయమణి, షీటీం సభ్యులు విద్యార్థినులు పాల్గొన్నారు.

'దళితబంధుపై ముఖ్యమంత్రి ప్రకటన చేయాలి'

హుజూరాబాద్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): దళితబంధుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటన చేయాలని జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి వాసు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన హుజూరాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రకటించిన దళితబంధు పథకంలోని రెండో విడత డబ్బులపై ఫ్రీజింగ్ ఎత్తి వేయకుండా దళిత వర్గాలను తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నారన్నారు. వెంటనే రెండో విడత దళితబంధు డబ్బులను కాంగ్రెస్ ప్రభుత్వం లబ్ధిదారులకు అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకన్న, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

● రెండో విడత దళిత బంధు నిధులను విడుదల చేయాలి

హుజూరాబాద్‌రూరల్ : రెండో విడుత దళిత బంధు నిధుల విడుదలపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటన చేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్ ఒక ప్రకటనలో కోరారు. లబ్ధిదారులకు వెంటనే నిధులను విడుదల చేసి ఆదుకోవాలని కోరారు.

● దళితబంధు నిధులు రాకుండా అడ్డుకున్నది కౌశిక్‌రెడ్డే

జమ్మికుంట: గత ప్రభుత్వ హయాంలో దళితబంధు రెండో విడత నిధులు రాకుండా అడ్డుకున్నది ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డేనని ఎన్ఎస్‌యూఐ నాయకులు పర్లపల్లి నాగరాజు ఆరోపించారు. జమ్మికుంటలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కౌశిక్‌రెడ్డి అధికారులను భయభ్రాంతులకు గురిచేయడం వల్లే దళితబంధు రెండో విడత నిధులు నిలిచిపోయాయన్నారు. పత్తి కృష్ణారెడ్డిపై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం సభ

చొప్పదండి, నవంబరు8: (ఆంధ్రజ్యోతి) పట్టణ పరిధిలోని తొగరుమామిడికుంటలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం సభను నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, వైద్యులు శైలజ, సమత, సీహెచ్‌వో వెంకటస్వామి, ఏఎన్ఎంలు సునీత, విజయలక్ష్మి అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి, మహిళలు పాల్గొన్నారు.

పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం


హుజూరాబాద్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న వొడితెల ప్రణవ్

హుజూరాబాద్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ వొడితెల ప్రణవ్ అన్నారు. శుక్రవారం హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద లబ్ధిదారులకు రూ. 4లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీలు అమలు చేశామన్నారు. ఏ రాష్ట్రంలో చేయని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్నారన్నారు. చాలా మంది నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించి ఆదుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి


మానకొండూర్ ప్రభుత్వ కళాశాలలో మాట్లాడుతున్న న్యాయాధికారి వెంకటేశ్

మానకొండూర్, నవంబరు 08, (ఆంధ్రజ్యోతి): సమాజంలో ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని న్యాయాధికారి కె వెంకటేశ్ సూచించారు. మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూర్బాగాంధీ పాఠశాలలో శుక్రవారం జాతీయ న్యాయ సేవల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి రాజ్యాంగం కల్పించిన చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యపై దృష్టి సారించి ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ టి మహేశ్, సీఐ లక్ష్మీనారాయణ, ప్రిన్సిపాల్ రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

● హుజూరాబాద్: విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని న్యాయాధికారి కిరణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని న్యూ శాతవాహన హైస్కూల్లో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రతి వ్యక్తి స్వేచ్ఛగా జీవిస్తున్నాడంటే ఎన్నో చట్టాలు వారికి అండగా ఉన్నాయనే విషయం తెలుసుకోవాలన్నారు.. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ అలేఖ్య, హుజూరాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోస్కుల శ్రీనివాస్, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పనులు కల్పించాలని హమాలీల ఆందోళన

శంకరపట్నం, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మొలంగూర్ గోదాం ఎదుట పనులు కల్పించాలని హమాలీలు శుక్రవారం ఆందోళనకు దిగారు. మొలంగూర్ గ్రామానికి చెందిన హమాలీలు రెండు బ్యాచ్‌లుగా మెట్‌పల్లి సహకార సంఘం పరిధిలోని మొలంగూర్, నల్ల వెంకయ్యపల్లె, గుడాటిపల్లెలో కాంటాలు వేస్తున్నారు. గుడాటిపల్లెలో కాంటాలు వేస్తున్న బ్యాచ్‌కు సరిపడా ధాన్యం లేకపోవడంతో తమకు మొలంగూర్ గ్రామంలో కాంటాలు వేసేందుకు అనుమతివ్వాలని గోదాం ఎదుట ఆందోళన చేశారు. సమాచారం తెలుసుకున్న సహకార సంఘం చైర్మన్ సంజీవరెడ్డి రెండు బ్యాచ్‌లకు పనులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.


మొలంగూర్ గోదాం ఎదుట ఆందోళన చేస్తున్న హమాలీలు

అక్రమ నిర్మాణాలు తొలగిస్తాం

జమ్మికుంట, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట మున్సిపల్ పరిధిలో ఎక్కడ అక్రమ నిర్మాణాలు చేపట్టినా తొలస్తామని మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ ఆయాజ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎంప్లాయిస్ కాలనీలో రోడ్డుపై అక్రమంగా నిర్మించిన షెడ్‌ను టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రేకుల షెడ్‌ను రోడ్డుపై పర్మినెంట్‌గా నిర్మించారన్నారు. వెంటనే తొలగించాలని, లేకపోతే తామే తొలగించాల్సి వస్తుందన్నారు. ఆయన వెంట టౌన్ ప్లానింగ్ అధికారులు శ్రీధర్, ప్రదీప్, సిబ్బంది ఉన్నారు.

యజ్ఞవరాహక్షేత్రంలో సుదర్శనహోమం

కరీంనగర్ కల్చరల్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): శ్రవణా నక్షత్రం సందర్భంగా శుక్రవారం యజ్ఞవరాహ క్షేత్రంలో సుదర్శన హోమాన్ని నిర్వహించారు. సర్వవైదిక సంస్థానం ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ శ్రీభాష్యం వరప్రసాద శర్మ పర్యవేక్షణలో విశ్వక్సేన ఆరాధన, సుదర్శన మూలమంత్ర, శతక, నారసింహ, వరాహ మూల మం త్రములతో హోమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. పూర్ణాహుతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టు సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కన్నుల పండువగా సీతారాముల కల్యాణం

రాయికల్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రామాజీపేట శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సీతారాముల వారి కల్యాణం శుక్రవారం కన్నుల పండువగా జరిగింది. ఆలయ అర్చకుడు చెరుకు రాజేశ్వరశర్మ, అజయ్ శర్మ పర్యవేక్షణలో వేద పండితుల రాంగోపాల్, ఆచార్యులు, జగన్నాథ ఆచార్యులు, వేద మంత్రోచ్ఛరణల మధ్య కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. స్వామివారి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకువచ్చి కల్యాణ మండపంలో పండుగగా కల్యాణాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

శంకరపట్నం, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో హుజూరాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్టు నిర్వాహకుడు జగదీశ్వర్ పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు జగదీశ్వర్ పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేయడం గొప్ప విషయమన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, నాగమణి, మహేందర్, మధుకర్, పీఈటీలు తిరుపతి, మోహన్, సమ్మయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

'సమాజాభ్యుదయానికి దర్పణం సాహిత్యం'


సమావేశంలో మాట్లాడుతున్న జీవీ శ్యాంప్రసాద్‌లాల్

కరీంనగర్ కల్చరల్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): సమకాలీన సమాజాభ్యుదయానికి దర్పణం సాహిత్యమని ఐఏఎస్ అధికారి జీవి శ్యాంప్రసాద్‌లాల్ అన్నారు. శుక్రవారం ఫిలింభవన్‌లో జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు గాజుల రవీందర్ అధ్యక్షతన కంచనపల్లి రవికాంత్ రచిం చిన 'నాని కిరణాలు', పుప్పాల కృష్ణగోపాల్ రచించిన 'కొత్తగాలి' పుస్తకాల పరిచయ సభకు శ్యాంప్రసాద్‌లాల్ ముఖ్య అతిథిగా హాజరై పుస్తకాలను పునరావిష్కరణ చేసి మాట్లాడారు. కవిత్వ ప్రయోజనం సమాజ హితమేనని, కవులు సమాజంలో జరిగే సంఘటనలను, సన్నివేశాలను హృదయంతో దర్శించి సమాజాన్ని జాగృతం చేయడానికి కవిత్వాన్ని వాడుకోవాలని అన్నారు. ఉస్మానియా విశ్వవి ద్యాలయం తెలుగు శాఖ ఆచార్యుడు డాక్టర్ ఎస్ రఘు మాట్లాడుతూ కవిత్వ పరమావధి సమాజ అభ్యున్నతి అని, సమాజంలో నైతిక విలువల కోసం ఎక్కువ సంఖ్యలో కవులు తయారు కావాల్సిన అవసరం ఉందని అన్నారు. 'నాని కిరణాలు' పుస్తకాన్ని ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ కల్వకుంట రామకృష్ణ, 'కొత్తగాలి' పుస్తకాన్ని విశ్రాంత గెజిటెడ్ ప్రధానోపాధ్యా యుడు, వ్యాఖ్యాత కెఎస్ అనంతాచార్య పరిచయం చేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి నంది శ్రీనివాస్, గంగుల శ్రీకర్, మాడిశెట్టి గోపాల్, అన్నవరం దేవేందర్, అన్నాడి గజేందర్‌రెడ్డి, ఎర్రోజు వేంకటేశ్వర్లు, కాందూరి వేంకటేశ్వర్లు, యోగాచార్య సంపత్‌కుమార్, బొమ్మకంటి కిషన్ తదితరులు పాల్గొన్నారు.